

‘పార్లమెంట్ టు ఈసీ’ ర్యాలీ ఉద్రిక్తం

2 లో..

నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

## రిపోర్టర్లు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.
మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.
9100900918
9100900931

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | మంగళవారం | 12- 08- 2025 | సంపుటి : 1 | సంచిక : 71 | పేజీలు : 8 | వెల : 4/-

BOOKINGS OPEN
GR
GALA RETREAT
A LUXURIOUS FARM STAY







GALA Retreat, Syno:-215,214 Mangalpally church, Koheda Road Ramdaspally village, Ibhrahimpatnam
+91 90305 01100, 9985198513

# సంపాదకీయం

## ఎన్నికల సంస్కరణలే శరణ్యం !

దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యాంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చ జరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి. ఇందుకోసం అవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్‌కు వరుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్లతో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృధా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపిటిసిలు, జడ్పిటిసిల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రతస్తు బీహార్ ఓట్ల సవసరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దీంతో సభాసమయం వృధా అవుతోంది. వీటికి చిత్తశుద్ధి ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకు అవకాశం ఉంది. అలా కాకుండా సభలో లొల్లి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి.

ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీతయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్చాలనుకున్నా సులువుగా ఆన్‌లైన్‌లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలంగించే వెసలు బాటు కలిగి ఉండాలి. లేదా ఇసికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్‌లో ఓటర్ల నవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని 4,130కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్నాటకలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ స్థానంలో చోటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకలా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చి నప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివన్నీ అరికట్టాలి. ఇదంతా పటిష్ట వ్యవస్థతో మాత్రమే సాధ్యం. అవన్నీ దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్ధసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికిఒ జవాబుదారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగోట్ల నమోదు, దంగ ఓట్లు వేయించు కోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నాం.

పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీలు అవలంబిస్తూ వస్తున్న దుర్మార్గపు చర్యలగానే చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్న రాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టీఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. 1951 మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి. 1989లో ఓటు హక్కును 18 ఏండ్లు నిండినవారికి ఇవ్వడం మొదలు 1990లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, 2009లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, 2019లో వీవీ స్లిప్పులు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం 2023లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పార్దర్శక విధానాం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడడం లేదు. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్‌తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి. సమగ్ర ఎన్నికల సంఘాన్ని నియిమించడంతో పాటు, సంస్కరణలు చేపడితే తప్ప దేశంలో ప్రజాస్వామ్యం అన్నది మనుగడ సాగించలేదు.

# పార్లమెంట్‌లో అదే రభస

- బీహార్ వ్యవహారంపై చర్చకు పట్టు
- ఉభయ సభలు వాయిదా
- అనుమానాల నివృత్తిపై భేటీకి ఇసి సమ్మతి



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** ప్రతిపక్షాల ఆందోళలతో పార్లమెంట్ దద్దరిల్లింది. సోమవారం ఉదయం ఉభయ సభలు ప్రారంభం కాగానే బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అందుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో ఆందోళనకు దిగాయి. బీహార్ ఓటర్ల జాబితా సవరణపై చర్చ నిర్వహించాల్సిందేనని పట్టుబట్టాయి. బీజేపీతో ఈసీ కుమ్మ-కై-÷-కందని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశాయి. స్పీకర్ సముదాయించే ప్రయత్నం చేసిన విపక్షాలు వెనక్కి తగ్గలేదు. సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో పార్లమెంట్ ఉభయ సభలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మరోవైపు.. ఓట్ల చోరీ జరుగుతుదంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో ఇండియా కూటమిలోని 25 ప్రతిపక్ష పార్టీల నుంచి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొననున్నారు. అయితే, ఇండియా కూటమి నేతల ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో ఇండియా బ్లాక్ ఎంపీల ర్యాలీపై ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లో జరుగుతున్న ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సరిగా లేదని ఆరోపిస్తూ ఇండియా కూటమి భారీ ఆందోళనకు సిద్ధమైంది. సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ఆఫీస్ వరకు 300 మందికి పైగా ఎంపీలు ర్యాలీ చేయబోతున్నారు. అయితే, ఈ ర్యాలీకి ఢిల్లీ పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ర్యాలీ నిర్వహణకు సంబంధించి తమకు ఎలాంటి అధికారిక వినతి అందలేదని సీనియర్ పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఇండియా కూటమి మాత్రం ర్యాలీ నిర్వహించి తీరాలని నిర్ణయించారు. ఇలాంటి సమయంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రతిపక్ష పార్టీ నేతలతో భేటీకి ఎన్నికల సంఘం అంగీకరించింది. కాంగ్రెస్ సీనియర్ నేత, పార్లమెంట్ సభ్యుడు జైరాం రమేష్ ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. భేటీకి అవకాశం ఇవ్వాలని కోరారు. జైరాం రమేష్ లేఖపై ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు జైరాం రమేష్‌కు ఎన్నికల సంఘం సెక్రటరీ అశ్వినీ కుమార్ మోహల్ ఆదివారం రాత్రి లేఖ రాశారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఎక్కువ మంది పట్టే అవకాశం లేనందున కేవలం 30 మందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. సుకుమార్ సెన్ హాల్‌లో సమావేశం జరగనుంది. అయితే, ఎన్నికల సంఘం భేటీకి అంగీకరించిన నేపథ్యంలో ర్యాలీపై ఇండియా కూటమి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. కాగా, 2024 ఎన్నికల్లో కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో దాదాపు 1,00,250 ఓట్లు చోరీ అయ్యాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు.




# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తం

**ఎంపిల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ.. ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు**

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి



తరలించారు.పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే అనుమతి లేదంటూ బారికేడ్ల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది.

# ఎంపిలకు మరో కొత్త నివాస సముదాయం


**ప్రారంభించిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,నేటి ప్రభాత సూర్య :** ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు- ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇకపై ఎంపీల కొత్త నివాసాల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కోరని.. పనిపై ఎక్కువ దృష్టి పెడతారని చెప్పారు. అద్దె భవనాల నుంచి పని చేసే మంత్రిత్వ శాఖల అద్దె ఏటా రూ.1,500 కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. అలాగే ఎంపీలకు కూడా సరైన నివాసాలు లేకపోవడంతో ప్రభుత్వ ఖర్చులు కూడా చాలా ఎక్కువగా అవుతున్నాయని వెల్లడించారు. నివాసాల కొరత ఉండడంతో 2014 నుంచి 2024 వరకు దాదాపు 350 మంది ఎంపీలకు కొత్త నివాసాలు నిర్మించినట్లు తెలిపారు. తాజాగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో 184 మందికి పైగా ఎంపీలు కలిసి నివాసం ఉండొచ్చని చెప్పారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో కొత్త నివాస సముదాయాన్ని నిర్మించారు. టైప్-2లో భాగంగా 184ఫ్లాట్లతో బహుళ అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టారు. సోమవారం ఈ నివాసాన్ని ప్రారంభించే ముందు ప్రాంగణంలో సింధూర మొక్కను మోడీ నాటారు. అనంతరం కార్మికులతో సంభాషించారు.ప్రతీ ఫ్లాట్ చాలా విశాలంగా నిర్మించినట్లు తెలుస్తోంది.ఈ భవనం అల్యూమినియం షట్టరింగ్‌తో కూడిన మోనోలిథిక్ కాంక్రీటును ఉపయోగించి నిర్మించారు.



# కాగ్ త్రైమాసిక నివేదిక

**ఆదాయం తగ్గడంపై కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగ్ క్వార్టర్లీ రిపోర్టుపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గిందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది. ఆరు గ్యారెంటీ-ల కాంగ్రెస్ హామీ.. ఆర్థిక రంగానికి నష్టం చేసింది. రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. రూ. 2,738 కోట్ల మిగులు ఉంటుందని బడ్జెట్‌లో చూపారు. మొదటి త్రైమాసికానికే రూ. 10,583 కోట్ల రెవెన్యూ లోటు ఉంది. మూడు నెలల్లోనే రూ. 20,266 కోట్లు- అప్పుగా తీసుకున్నారు. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఆర్థిక రంగాన్ని ఎలా గాడిన పెడుతారో కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు చెప్పగలరా..? అని కేటీఆర్ నిలదీశారు.

# సమస్యల పరిష్కారంలో పట్టువిడుపులు ఉండాలి

- షూటింగ్‌ల నిలిపివేత సరైన నిర్ణయం కాదు
- కలిసి చర్చించుకోవాలని కార్మిక సంఘాలకు మంత్రి సూచన



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పట్టువిడుపులతో ఉండాలని నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఒకరి ఇబ్బందులను మరొకరు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కమిటీ- ఏర్పాటు- చేసుకోవాలని.. నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులు మంగళవారం మరోసారి చర్చించుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దిల్ రాజుకు మంత్రి సూచించారు. సినీ కార్మికుల వేతనాలు పెంచాలని గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఫిల్మ్ ఫెడరేషన్ షూటింగ్‌లను నిలివేస్తున్నట్లు- నిర్ణయం తీసుకుంది. ఈ విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. పని చేస్తూనే తమ డిమాండ్లను నెరవేర్చుకోవాలి కానీ, షూటింగ్‌లను నిలిపివేయడం సరైనది కాదని ఆయన అన్నారు. సోమవారం ఫిల్మ్ ఫెడరేషన్ ప్రతినిధులు, నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజుతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నిర్మాతలు సుప్రియ, జెమిని కిరణ్, దామోదర్ ప్రసాద్ ఉన్నారు. పరిశ్రమలో నెలకొన్న తాజా పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం తన మీద కోపం ఎస్ఎల్‌బిసి మీద చూపిస్తుందని ఆరోపించారు. ఇది కూలిపోవాలని కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 43 కిలోమీటర్లు ఉన్న ఈ టన్నెల్ ఓ అద్భుతమని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అసలు అద్భుతమే కాదని విమర్శించారు. కాళేశ్వరం నివేదిక రావడంతో.. బీఆర్ఎస్ నాయకులు నోళ్లు మెదపడం లేదని పేర్కొన్నారు.

# గర్భిణిని మోసుకెళ్లిన భర్త

**మార్గమధ్యంలోనే ప్రసవం**

**సంగారెడ్డి- నేటి ప్రభాత సూర్య :** సంగారెడ్డి జిల్లా నాగలగిద్ద మండలం మున్యా నాయక్ తండాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. తండాకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో గర్భిణి ఆసుపత్రికి నడుచుకుంటూ వెళుతూ.. మార్గమధ్యలో ప్రసవించింది. మున్యా తండాకు చెందిన కౌశిబాయి అనే మహిళ పురిటి నొప్పులతో ఇబ్బంది పడింది. గమనించిన కుటుంబ సభ్యులు అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. తండా వరకు సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో రెండు కిలోమీటర్ల దూరంలోనే అంబులెన్స్‌ను నిలిపేశారు. ఆ పరిస్థితుల్లో ఆశా వర్కర్, కుటుంబ సభ్యుల సహాయంతో కౌశిబాయి భర్త ఆమెను తన భుజంపై మోస్తూ అంబులెన్స్ వరకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే ఆమె ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.



వందకోట్ల క్లబ్‌లో చేరిన కింగ్‌డమ్ 8లో..


నేటి ప్రభాత సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

TGTEL/25/A0784



## రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

**అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.**

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

9100900918
9100900931



ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | మంగళవారం | 12- 08- 2025 | సంపుటి : 1 | సంచిక : 71 | పేజీలు : 8 | వెల : 4/-




# ఏం చేద్దాం!

- సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ
- బిసి రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తాజా రాజకీయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని

మిగతా 4వ పేజీలో..



## సిఎం రేవంత్ రెడ్డికి ఊరట

- ఎన్నికల కేసును కొట్టివేసిన హైకోర్టు
- 2019లో కోడ్ ఉల్లంఘన కేసులో ఉపశమనం

4లో..

## అలిగిన హైడ్రా మార్షల్స్

- వేతనాల విషయంలో బెట్టు
- వేతనాలు తగ్గిస్తారని ఆందోళన
- విధులకు కాసేపు దూరం
- బుజ్జగించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్
- జీతాలు మున్ముందు పెరుగుతాయని హామీ

4లో..





# కొత్త ఐటీ బిల్లు!

- లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- ఆమోదం పొందిన నూతన ఆదాయపు పన్ను - 2025 బిల్లు
- ఎలాంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటుతో ఆమోదం

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు సోమవారం లోక్‌సభ ఆమోదం తెలిపింది. సెలక్షన్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు కొత్త బిల్లును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశపెట్టారు. బిహార్ ఓటర్ల సమగ్ర సవరణపై విపక్షాలు ఆందోళన నిర్వహిస్తుండటంతో సభలో బిల్లుపై చర్చకు తావులేకుండా పోయింది. బిల్లు ప్రవేశపెట్టిన కొన్ని గంటల్లోనే ఎలాంటి చర్చా జరగకుండానే మూజువాణి ఓటుతో సభామోదం పొందింది. బిల్లు పాసైన అనంతరం సభ మంగళవారానికి వాయిదా పడింది. ఈ బిల్లును రాజ్యసభ

మిగతా 4వ పేజీలో..

# డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే కీలకం



- కాళేశ్వరం ప్రాజెక్టు విచారణపై మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు
- డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా చర్యలు
- మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు
- అసెంబ్లీ స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం
- బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికి టీబీజేపీ ఎంపీలదే బాధ్యత



**కరీంనగర్- నేటి ప్రభాత సూర్య :** మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫేస్టోలోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తు చేశారు. సోమవారం మంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్మతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి,

మిగతా 4వ పేజీలో..



## ధన్‌ఖడ్ కహా హై!


- మాజీ ఉపరాష్ట్రపతి ఆచూకీ తెలపాలని ఎంపీ విజ్ఞప్తి
- ఆయన ఆరోగ్యంపై మాకు ఆందోళనగా ఉందని ఆవేదన
- ఆయనతో మాట్లాడాలని అనుకున్నా సాధ్యం కాలేదని ఆందోళన
- హోంమంత్రి అమిత్ షాకు శివసేన ఎంపి సంజయ్ రౌత్ లేఖ

**న్యూఢిల్లీ, నేటి ప్రభాత సూర్య :** రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ చెప్పాలంటూ శివసేన నేత సంజయ్ రౌత్ కేంద్రహోంమంత్రి అమిత్ షాను కోరారు.

4లో..

# సివిల్స్ రాసేవారికి అండ

- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం
- మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి




**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలు చేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి


మిగతా 4వ పేజీలో..



## కుక్కలను పట్టుకోండి!

- వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి
- ఇంకెంతమాత్రం జాప్యం చేయడం సరికాదు
- తరలింపు ప్రక్రియను అడ్డుకుంటే కఠిన చర్యలు
- ఢిల్లీ అధికారులకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

4లో..




## మరికొన్ని పార్టీలు ఫట్

- నిషేధిత జాబితాలో చేరిన పలు పార్టీలు
- రెండోదశలో 476 పార్టీలను గుర్తించిన ఇసి

4లో..

# ముగ్గురు కలిసి ముచ్చట్లు!

- ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్, హరీష్‌లతో కెసిఆర్ మంతనాలు
- కాళేశ్వరం నివేదిక తదితర అంశాలపై చర్చ
- బిజెపిలో విలీనం అంటూ వస్తున్న వార్తలపైనా ఆరా



**గజ్వేల్- నేటి ప్రభాత సూర్య :** కాళేశ్వరం నివేదక తరవాత మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వరుసగా పార్టీ ముఖ్యులతో భేటీ అవుతున్నారు. ఎర్రవల్లి లోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో

మిగతా 4వ పేజీలో..



## కొండా సురేఖకు నిరసన సెగ

- హన్మకొండలో మంత్రి ఇల్లు ముట్టడించిన మధ్యాహ్న భోజన నిర్వాహకులు

4లో..

# మంత్రి పదవిని అడ్డుకున్నరు!

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మరోసారి ఆవేదన
- మంత్రిగిరిపై భట్టి హామీ ఇచ్చారని వెల్లడి



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని, ఇది వాస్తవమని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అయితే ఆ హామీని అధిష్ఠానం అమలు చేయలేదని వాపోయారు. ఈ విషయంలో తనను రాష్ట్రంలోని ముఖ్య నేతలే అడ్డుకుంటూ అవమానిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇందులో వాస్తవాన్ని ప్రజలకు

మిగతా 4వ పేజీలో..

# 14న కరీంనగర్‌లో బిసి కదనభేరీ

- బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర
- ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రులు



**కరీంనగర్ - నేటి ప్రభాత సూర్య :** బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ ఆరోపించారు. బిసిలకు న్యాయం జరగాలంటే తమిళనాడు తరహాలో పోరాడాలని తాము కాంగ్రెస్‌కు సూచించినట్లు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఈనెల 14న కరీంనగర్‌లో 'బిసి కదన భేరి' పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

మిగతా 4వ పేజీలో..

# సిఎం రేవంత్ రెడ్డికి ఊరట

**ఎన్నికల కేసును కొట్టివేసిన హైకోర్టు**



హైదరాబాద్– నేటి ప్రభాత సూర్య : సిఎం రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. 2019 అక్టోబర్‌లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పీఎస్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన ఈ కేసును కొట్టేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలావుంటే రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుకు సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పుర్ బెంచ్‌కు బదిలీ చేయాలని సుప్రీంకోర్టులో పెద్దిరాజు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పిటిషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజుపై సీజేఐ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు క్షమాపణలు చెప్పాలని తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజుల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# అలిగిన హైడ్రా మార్షల్స్

- వేతనాల విషయంలో బెట్టు.. విధులకు కాసేపు దూరం
- బుజ్జగించిన కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** రాష్ట్ర ప్రభుత్వం జీతాలు తగ్గించడంపై హైడ్రా మార్షల్స్ ఆందోళన చేపట్టారు. విధులను బహిష్కరించి తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. దీంతో హైడ్రా కంట్రోల్ రూమ్ సేవలతోపాటు– –ట్రైనింగ్, ప్రజావాణి సేవలు నిలిచిపోయాయి. ఈ విషయంపై తాజాగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా మార్షల్స్ ఆందోళనపై ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. హైడ్రా మార్షల్స్ ఆందోళన టీ కప్పులో తుఫాను లాంటిదని కమిషనర్ రంగనాథ్ చెప్పుకొచ్చారు. జీవో ప్రకారం ఒక స్కేల్ జీతం విడుదల చేశారని తెలిపారు. హైడ్రాలో పనిచేస్తున్న వారి జీతాలు తగ్గే అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్న కన్ఫ్యూజన్‌తో మార్షల్స్ ఆందోళన చెందారని వివరించారు. అందరికి అర్థం అయ్యేలా వివరించామని పేర్కొన్నారు. వాళ్ళు కూడా సంతోష పడ్డారని చెప్పారు. హైడ్రాలో పని చేస్తున్న మార్షల్స్‌కి ఇంకా జీతం పెరుగుతుందని రంగనాథ్ వెల్లడించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కూడా.. జీతాలు పెంచే అంశంపై పరిశీలన చేస్తుందని తెలిపారు. హైడ్రా మార్షల్స్ పట్ల ఏ అధికారి అమర్యాదగా ప్రవర్తించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలా ఎవరైనా చేస్తే.. నేరుగా తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఇతర రాష్ట్రాల్లో కూడా సమీక్షించి అక్కడ పరిస్థితిని చూసి జీతాలు పెంచే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఎక్కువ గంటలు పనిచేస్తే.. ఓవర్ టైమ్ ఇవ్వాలనే అంశాన్ని కూడా పరిశీలిస్తామని వెల్లడించారు.

# మరికొన్ని పార్టీలు ఫట్

- నిషేధిత జాబితాలో చేరిన పలు పార్టీలు
- రెండోదశలో 476 పార్టీలను గుర్తించిన ఇసి

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** చట్టబద్ధతను పాటించని రాజకీయ పార్టీలపై ఈసీ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్లు– కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇటీవల 334 పార్టీలను రద్దు చేసిన ఈసీ..తాజాగా రెండో రౌండ్‌లో మరో 476 పార్టీలను గుర్తించి.. వాటిపై వేటు వేసే పక్రియను కొనసాగిస్తోంది. తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో ఏపీ నుంచి 17 పార్టీలు ఉండగా.. తెలంగాణ నుంచి 9పార్టీలు ఉన్నట్లు ఈసీ పేర్కొంది.ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల వ్యవస్థను పటిష్టం చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ పేర్కొంది. 2019 నుంచి ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనైనా పోటీ– చేయని రాజకీయ పార్టీలను గుర్తించి, జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు– తెలిపింది. ఇందులో భాగంగానే తొలి రౌండ్‌లో ఆగస్టు 9న 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా.. రెండో దశలో మరో 476 పార్టీలను గుర్తించినట్లు– వెల్లడించింది. తాము డీలిస్ట్ చేసిన పార్టీలేవీ.. ప్రజాప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్ 29సీ, 29బీ ఆదాయపన్ను చట్టం–1961, ఎన్నికల గుర్తులు ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని ఈసీ స్పష్టం చేసింది.

# మంత్రి కొండా సురేఖ ఇంటి ముట్టడి

**హనుమకొండ- నేటి ప్రభాతసూర్య :** హనుమకొండలోని రామ్‌నగర్‌లో మంత్రి కొండా సురేఖ ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు మంత్రి ఇంటిని ముట్టడించారు. వెంటనే 8 నెలల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. మంత్రి ఇంట్లోకి చొరబడే ప్రయత్నం చేయగా సుబేదారి పోలీసులు వారిని అడ్డుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు.

# డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే కీలకం

మొదటిపేజీ తరువాయి..

కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతి పక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు పోతామని స్పష్టం చేశారు.

# తెలంగాణలో ఓటు చోరీపై జవాబివ్వాలి

**రాహుల్‌కు కెటిఆర్ డిమాండ్**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ప్రభుత్వంపై మరోసారి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫైరయ్యారు. తెలంగాణలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఓటు– చోరీ చేశారన్నారు. ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో 'ఓటర్ చోరీ' జరిగిందంటూ నిరసన వ్యక్తం చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుండి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఈ మార్చ్‌లో 25 ప్రతిపక్ష పార్టీల నుండి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొన్నారు. ఈ ర్యాలీపై కెటిఆర్ స్పందిస్తూ.. కాంగ్రెస్ విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలపై రాహుల్ గాంధీని కెటిఆర్ నిలదీశారు. తెలంగాణలో రాహుల్ గాంధీ చేసింది కూడా ఓటు– చోరీ కాదా? అంటూ ప్రశ్నించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో 420 హామీలు 100 రోజుల్లోపు అమలు చేస్తామని చెప్పి గెలిచి.. ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ఉండటం ఓటు– చోరీ కిందకి రాదా అని మండిపడ్డారు. బిజెపికి వ్యతిరేకంగా ఓటు– చోరీపై పోరాడుతున్న రాహుల్ గాంధీ.. తెలంగాణలో మీరు చేసేది ఎంటి అని నిలదీశారు.

# వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

- ఇంకెంతమాత్రం జాప్యం చేయడం సరికాదు
- తరలింపు ప్రక్రియను అడ్డుకుంటే కఠిన చర్యలు
- ఢిల్లీ అధికారులకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

ఢిల్లీ, ఎన్సీఆర్‌లలోని అన్ని వీధి కుక్కల బెడదపై సుప్రీం తీవ్రంగా స్పందించిది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. అలాగే జంతు ప్రేమికులు ఈ విషయంలో అడ్డుకుంటే సహించేది లేదని తెలిపింది. ఈ పక్రియకు ఆటంకం కలిగించే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది. 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలని తెలిపింది. అన్ని కుక్కలను క్రిమిరహితం చేసి శాశ్వతంగా ఆశ్రయాలకు తరలించాలని ఉత్తర్వులో న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ లేకుండా ఈ పక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని అధికారులకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఈ ఆదేశాలు జారీ చేసింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని చెప్పింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంపై విచారణ కొనసాగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టు–కొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా ఢిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించింది. వీధికుక్కల తరలింపు ప్రదేశాలపై జస్టిస్ పార్దివాలా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని కోరగా.. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తెలిపారు. జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడంతో ఆ పనులు నిలిచిపోయాయని న్యాయస్థానానికి వివరించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ పార్దివాలా 'ఆ జంతు ప్రేమికులందరూ కలిసి రేబిస్‌తో ప్రాణాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాగలుతారా?' అని ప్రశ్నించారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా ఎవరికీ అనుమతి ఇవ్వొద్దని అన్నారు. కుక్కల కోసం వెంటనే షెల్టర్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

# ధన్‌ఖడ్ కహా హై!

- మాజీ ఉపరాష్ట్రపతి ఆచూకీ తెలపాలని ఎంపీ విజ్ఞప్తి
- ఆయన ఆరోగ్యంపై మాకు ఆందోళనగా ఉందని ఆవేదన
- ఆయనతో మాట్లాడాలని అనుకున్నా సాధ్యం కాలేదని ఆందోళన
- హోంమంత్రి అమిత్ షాకు శివసేన ఎంపి సంజయ్ రౌత్ లేఖ



**న్యూఢిల్లీ, నేటి ప్రభాత సూర్య :**

రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ చెప్పాలంటూ శివసేన నేత సంజయ్ రౌత్ కేంద్రహోంమంత్రి అమిత్‌షాను కోరారు. ఆయనతో సంప్రించాలని చూసినా ఆయన ఎక్కడున్నారో తెలియడం లేదన్నారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామా దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అనారోగ్య కారణాలతోనే పదవి నుంచి వైదొలుగుతున్నట్లు– ఆయన చెప్పినప్పటికీ.. దీనిపై విపక్షాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాల వేళ తాజాగా శివసేన (యూబీటీ–) సీనియర్ నేత సంజయ్ రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ధన్‌ఖడ్‌ను తాము ఫోన్‌లో కూడా కలవ లేకపోతున్నామని, ఆయన ఎక్కడున్నారో చెప్పాలని కోరారు. మన మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడున్నారన్న దానిపై ఎలాంటి సమాచారం లేదు. ఆయన ప్రస్తుత లొకేషన్ ఏంటి? ఆయన ఆరోగ్యం ఎలాఉంది?వంటి ప్రశ్నలపై స్పష్టతరావట్లేదు. ధన్‌ఖడ్‌తో మాట్లాడేందుకు కొంతమంది రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేకపోయింది. ఆయనను, ఆయన సిబ్బందిని సంప్రదించలేకపోతున్నాం.ఇది చాలా ఆందోళనకరం. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా? ఈ ప్రశ్నలపై దేశ ప్రజలకు సమాధానం కావాలని సంజయ్ రౌత్ తన లేఖలో ప్రశ్నించారు. ఈ లెటర్‌ను సంజయ్ రౌత్ ఆదివారం పంపించగా.. సోమవారం ఎక్స్ ఖాతాలో దీని గురించి పోస్ట్ చేశారు. ధన్‌ఖడ్ ఎక్కడున్నారో తెలుసుకునేందుకు సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయాలని అనుకుంటున్నట్లు ఎంపీ సంజయ్ రౌత్ వెల్లడించారు. సుప్రీంకోర్టుకు వెళ్లేముందు దీనిపై మీ నుంచి సమాచారం కోరడం ఉత్తమమని భావించాం. మా ఆందోళలను అర్థం చేసుకుని మాజీ ఉపరాష్ట్రపతి ఆచూకీ చెబుతారని విశ్వసిస్తున్నాం అని శివసేన ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు.

# కొత్త ఐటీ బిల్లు!

మొదటిపేజీ తరువాయి..

ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతి ముందుకు వెళ్తుంది. రాష్ట్రపతి ఆమోద ముద్రతో కొత్త చట్టంగా మారి 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం–1961 స్థానంలో లోక్‌సభలో కేంద్రం ఆదాయపు పన్ను బిల్లు, 2025ను ప్రవేశపెట్టింది. దానిపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించింది. బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని పార్లమెంటు సెలెక్ట్ కమిటీ ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం కొత్త ఆదాయపు పన్ను బిల్లు–2025ను ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సెలక్ట్ కమిటీ సిఫార్సులన్నింటినీ దాదాపుగా ఆమోదించినట్లు మంత్రి వెల్లడించారు. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి 66 బడ్జెట్లలో ఎన్నో సవరణలు జరిగాయి. సంక్లిష్టంగా తయారైన ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్లో ప్రభుత్వం పేర్కొంది. ఈ నేపథ్యంలో కొత్త బిల్లును రూపొందించారు. సవరించిన కొత్త బిల్లు దశాబ్దాల నాటి పన్ను నిర్మాణాన్ని మరింత సులభతరం చేస్తుందని, వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు, అనవసరమైన వ్యాజ్యాలను నివారించడానికి సహాయపడుతుందని బైజయంత్ పాండా అన్నారు.

# ఏం చేద్దాం!

మొదటిపేజీ తరువాయి..

నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు– సమాచారం.

# మంత్రి పదవిని అడ్డుకున్నరు!

మొదటిపేజీ తరువాయి..

వివరించిన భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని, ప్రభుత్వం అవినీతిరహిత పాలనను అందించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నానన్నారు. తెలంగాణ సమాజం ఆకాంక్షలు నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆకాంక్షించారు.

# ముగ్గురు కలిసి ముచ్చట్లు!

మొదటిపేజీ తరువాయి..

పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు సమాచా రం. రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు విచారించిన ఈ కమిషన్.. ఇటీ–వల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు–చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు– పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీం కోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు ఒక ప్రచారం అయితే ఉధృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

# 14న కరీంనగర్‌లో బిసి కదనభేరీ

మొదటిపేజీ తరువాయి..

ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సభకు సంబంధించిన సన్నాహక సమావేశం సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. మంత్రి తలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ..అధికారంలోకి వస్తే బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని, ఏటా రూ.20 వేల కోట్లు– కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఇప్పుడు కేవలం ఓ తీర్మానం చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. కుల గణన, 42 శాతం రిజర్వేషన్ల అంశాలపై లోక్‌సభ ఎన్నికలకు ముందు హడావిడి చేసి ఇప్పుడు ఏమీ చేయడం లేదని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి బిసిల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించవద్దని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎంఎల్ఎ గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పుడు మోసపూరిత నాటకాలు ఆడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ప్రధానిని, రాష్ట్రపతిని కలిసేందుకు ప్రయత్నించారా? అని ప్రశ్నించారు .వంద మంది ఎంపిలు ఉన్న కాంగ్రెస్ పార్లమెంట్‌లో ఈ అంశంపై ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. బిసిలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించింది, ఆర్‌టిసి ఛైర్మన్‌గా, హైదరాబాద్ మేయర్‌గా బిసిలకే అవకాశం ఇచ్చింది కెసిఆర్ అని గుర్తుచేశారు. మంత్రులుగా కూడా బిసిలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చింది గత ప్రభుత్వమేనని చెప్పారు. శాసనమండలిలో పక్ష నేత మధుసూదనచారి మాట్లాడుతూ.. బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌ఓ చేర్చడమే ఏ–కై–క మార్గమని చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివా స్ గౌడ్ మాట్లాడుతూ..42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి బిసిల సంఖ్యను తక్కువగా చూపారని విమర్శించారు. కేంద్రానికి పంపిన ఆర్డినెన్స్ ముసాయిదాలో రాజకీయ రిజర్వేషన్ల అంశం మా త్రమే ఉందని, విద్య, వైద్యం వంటి ఇతర రంగాలను కావాలనే విస్మరించారని ఆరోపించారు. సమావేశంలోఎంఎల్‌సిలు బండ ప్రకాష్, ఎల్. రమణ, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్, బిసి కమిషన్ మాజీ వకులాభరణం కష్ణమోహన్, జెడ్‌పి మాజీ ఛైర్‌పర్సన్లు తుల ఉమ, కనుమల్ల విజయ, దావ వసంత, మాజీ ఎంఎల్‌లు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఒడితెల సతీష్ బాబు, విద్యాసాగర్ రావు, కోరుకంటి చందర్, మాజీ ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణ్‌రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ రాసేవారికి అండ

మొదటిపేజీ తరువాయి..

ఉపయోగ ్పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ– సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్–2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు–కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ– సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. ఢిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

## సింగరేణి రిటైర్డ్ కార్మికుల సంఘ అధ్యక్షుడు వాసాల శంకరును పరామర్శించిన మాజీ విప్ నల్లాల ఓదెలు



మంచిర్యాల జిల్లా :నేటి ప్రభాత సూర్య: ఆగష్టు, 11:చెన్నూరు: ఇటీవల అనారోగ్యానికి గురై, హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుల అసోసియేషన్ అధ్యక్షులు వాసాల శంకరు ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. సోమవారం చెన్నూరు ఎమ్మెల్యే, మాజీ విప్ నల్లాల ఓదెలు ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఓదెలుతో పాటు ఎంఆర్పిఎస్ నాయకులు తుంగపిండి శంకర్, ఆవునూరి పోశం, ఆసం కొమురన్న, ఈర్ల సర్జన్, శని గారు, కుమార్, ఆవునూరి రవి, పల్లె సమ్మయ్య, ఆరు మూల నర్సింగరావు తదితరులు వాసాల శంకరును పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని అందరూ ఆకాంక్షించారు.

## గంట్లవెల్లి ప్రభుత్వ పాఠశాలలో దుశ్చర్యల పై పోలీసులు విచారణ ప్రారంభం





షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు11): ఫరూక్‌నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మళ్లీ విధ్వంసానికి పాల్పడిన ఘటన గ్రామంలో ఆగ్రహానికి దారితీసింది. శనివారం, ఆదివారం సెలవులు కావడంతో, ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల తాళం పగులగొట్టి, ఫ్యాన్లను ధ్వంసం చేసినట్లు సమాచారం. గత నెల రోజుల క్రితం కూడా ఇదే విధంగా పాఠశాల ఫ్యాన్లు, కిటికీలు, రికార్డులు ధ్వంసం చేసిన ఘటన చోటు చేసు కుంది. ఈ నేపథ్యంలో గ్రామ పెద్దలు, విద్యావంతులు ఈసారి పోలీసులకు సమాచారం ఇచ్చరు. విద్యాసంస్థలపై ఇలాంటి చర్యలు తీవ్రంగా ఖండనీ యమని గ్రామ ప్రజలు పేర్కొం టున్నారు. నిందితులను గుర్తించి, కఠిన శిక్షలు విధించాలనే డిమాండ్ తల్లిదండ్రులు, విద్యార్థుల నుండి వ్యక్తమవుతోంది.

సమాచారం అందుకున్న షాద్‌నగర్ పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న కొందరు యువకులపై గ్రామస్తులు సమాచారం ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. గ్రామ సెక్రటరీ, పెద్దలు యువ నాయకులు తదితరులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు. పోలీసులు నిందితులను త్వరలోనే పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారని గ్రామస్తులు తెలిపారు.

# 20న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికుల ధర్నా

### కనీస వేతనం 26 వేలకై 10 గంటల పని గంటల పెంపు రద్దు సహా పలు డిమాండ్లు



మంచిర్యాల: నేటి ప్రభాత సూర్య: ఆగష్టు. 11: కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, హమాలి, మోటార్, భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి, పలు డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 20న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు టీయూసీఐ ( టీయూసీఐ ) జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం హాల్లో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కార్మికులకు అనేక హామీలు ఇచ్చినా, ఇప్పటివరకు వాటిని నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. మధ్యాహ్న భోజన పథకం, ఆటో కార్మికులు, సంఘటిత%-%అసంఘటిత రంగాల కార్మికుల కోసం కనీస వేతనాలను పెంచుతామని, జీవన సవరణ చేస్తామని చెప్పినా, ప్రభుత్వం వాటిని విస్మరించిందని మండిపడ్డారు.

**ప్రధాన డిమాండ్లు:**

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల కనీస వేతనం ₹26,000గా నిర్ణయించాలి.

భవన, ఇతర నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా ₹10 లక్షలు కల్పించాలి.

హమాలి, మోటార్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

పని గంటలను 10కి పెంచిన 282వ జీవోను తక్షణమే రద్దు చేయాలి.

నలుగురు లేబర్ కోడ్‌లను విరమించుకోవాలి.

మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, కేజీబీవీ, మోడల్ స్కూల్, యూనివర్సిటీలలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి.

హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.

హాస్పిటల్, మెడికల్ కాలేజీల సిబ్బందికి నైపుణ్యానుసారం వేతనాలు చెల్లించాలి.

ప్రైవేట్ ఇన్సూరెన్స్ అప్పగింపును విరమించుకోవాలి.

జాడి దేవరాజ్ మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి మొండి చేయి చూపుతోంది. అర్హులైన వారికి ఇండ్ల మంజూరుతో పాటు, కార్మిక సంక్షేమ పథకాలను విస్తరించాలి. ఈ ధర్నాను విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలి" అని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు చాప్పిడి మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి పి. మల్లేష్, ప్రగతిశీల భవన నిర్మాణ అడ్డ కార్మిక సంఘం అధ్యక్షుడు చదువుల దేవయ్య, కార్మిక సంఘ నాయకులు ఎన్. శ్రీనివాస్, రమేష్, ఎం. సదానందం, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం షీ టీం అవగాహన సదస్సు

### మందమర్రి ఎస్ఐ రాజశేఖర్





మంచిర్యాల జిల్లా :నేటి ప్రభాత సూర్య: ఆగష్టు,11:మందమర్రి : రామగుండం సిపి గారి ఆదేశాల మేరకు, మంచిర్యాల జిల్లా మందమర్రిలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల అండ్ కళాశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పోలీసులతో పాటు షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ యువతలో డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలు, సమాజంలో వాటి వల్ల ఏర్పడే నేరాలు, శారీరక మానసిక నష్టాలపై విద్యార్థులకు వివరించారు. అలాగే షీ టీమ్ ఉద్దేశ్యం, మహిళల భద్రత కోసం చేపట్టే చర్యలు, మానవ అక్రమ రవాణా, పాక్సో చట్టం, బాల్య వివాహాల హానికర ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంకా ఈవ్‌టీజింగ్, టీ -సేఫ్ యాప్ వినియోగం, పోస యాక్ట్. సోషల్ మీడియా వలన కలిగే లాభాలు నష్టాలు, సైబర్ క్రైమ్స్ నివారణ పద్ధతులు, సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930, డయల్ 100 ప్రాముఖ్యత వంటి అంశాలపై విశదీకరించారు. "మహిళలను వేధించినా, డ్రగ్స్ సేవించినా, రోడ్డుపై అవమానకర వ్యాఖ్యలు చేసినా లేదా వెంబడించినా వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నంబర్ 6303923700కు ఫిర్యాదు చేయాలి. ఎటువంటి రాజీపడకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని ఆయన హెచ్చరించారు.

కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి, మందమర్రి పోలీసు స్టేషన్ సిబ్బంది, షీ టీమ్ కానిస్టేబుళ్లు శ్రవణ్, సతీష్, జ్యోతి, శ్రీలత, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకొని, భవిష్యత్తులో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని కోరారు.

## మందమర్రిలో నులి పురుగుల నివారణ కార్యక్రమం



మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య: ఆగష్టు 11: రామని కాలనీ సెక్టర్‌లోని శాంతినగర్-2 అంగన్వాడి సెంటర్‌లో నూల్లి పురుగుల నివారణ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్ దుర్గం భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఆశా వర్కర్ లక్ష్మి, ఆయా శంకరమ్మ, ఏరియా పెద్దలు, స్థానికులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పిల్లల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసి, నూల్లి పురుగుల నివారణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అంగన్వాడి టీచర్ దుర్గం భాగ్యలక్ష్మి గారు మాట్లాడుతూ పరిశుభ్రత పాటించడం ద్వారా ఈ సమస్యను తగ్గించవచ్చని, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, మరుగుదొడ్లు సక్రమంగా ఉపయోగించడం, ఆహారాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అలవాట్లు పెంపొందించుకోవాలని , పిల్లల ఆరోగ్యంపై పర్యవేక్షణ చేస్తూ, అవసరమైతే వైద్యులను సంప్రదించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలు బయట ఆహారం తినకూడదని, సమతుల్య పోషకాహారం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి నూల్లి పురుగుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు.

ప్రతి సంవత్సరం పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం, పరిశుభ్రత పాటించడం, బయటి ఆహారం మానుకోవడం వంటి చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని ఈ సందర్భంగా అధికారులూ, ఆరోగ్య సిబ్బందీ సూచించారు.

## కొండారెడ్డిపల్లి గ్రామంలో బస్సు నుండి 90 లీటర్ల డీజిల్ దొంగతనం

### తెలంగాణ ఆర్టీసీ బస్సు



షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 11): కేశంపేట్ మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో రాత్రి వేళ బస్సు నుండి దుండగులు 90 లీటర్ల డీజిల్ దొంగిలించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై గ్రామ పెద్దలకు సహాయం కోరగా, పల్లె బాలేశ్వర్ రూ.5,000, కానం ప్రేమ్ కుమార్ గౌడ్ రూ.3,000 ఆర్థిక సాయం అందించారు. వీరి సహాయానికి బస్సు కండక్టర్ మరియు డ్రైవర్ కృతజ్ఞతలు తెలిపారు. డీజిల్ దొంగతనం చేసిన దొంగలపై నిఘా వేసి మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

# టీఎన్జీవో ప్లాట్లపై అవకతవకల ఆరోపణలు .. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం



### నస్పూర్ సర్వే నెంబర్ 42లో రియల్ ఎస్టేట్ వెంచర్ అనుమానం

మంచిర్యాలజిల్లా,నేటి ప్రభాత సూర్య: ఆగస్టు 11: మంచిర్యాల. నస్పూర్ శివారులోని సర్వే నెంబర్ 42లో గల టీఎన్జీవో ప్లాట్లలో జరుగుతున్న అవకతవకలపై జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి, ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారుతున్నాయా అనే అనుమానం వ్యక్తం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, "సాధారణ ప్రజలు గూడు కోసం గుడిసె కట్టినా, ప్రభుత్వ అధికారులు తక్షణమే వచ్చి తొలగిస్తారు. కానీ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న టీఎన్జీవో కాలనీలో జరుగుతున్న అవకతవకలు, అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై మాత్రం చర్యలు తీసుకోవడంలేదు" అని ప్రశ్నించారు.సర్వే నెంబర్ 42లో ఉన్న భూములు టీఎన్జీవో ప్లాట్లకే సంబంధించినవో, లేక రియల్ ఎస్టేట్ వెంచర్‌గా మారాయో అనే విషయంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగుల కిరణ్ బాబు, నాయకులు జాడి ప్రేంసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితోనే సమస్యల పరిష్కారం: కలెక్టర్ నారాయణరెడ్డి



రంగారెడ్డి-నేటి ప్రభాత సూర్య: ప్రజావాణి కార్యాక్రమం ద్వారా ప్రజా సమ స్యలను త్వరగా పరిష్కారం చేస్తున్నట్లు రంగారెడ్డిజిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మం దిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెంది న 61మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అ ధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్ట ర్ చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిసంగీతపాటుసంబంధితఅధికారులు ఉన్నారు.

# జోవియల్ స్కూల్‌లో ఘనంగా రక్షాబంధన్

**విషంశెట్టి సంతోష్ గుప్తా**



యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 11):
మండల పరిధిలో జోవియల్ హై స్కూల్ , పుడమి నైబర్ స్కూల్ లో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ఈ కార్యక్రమంలో భాగంగా.. విషం శెట్టి సంతోష్ గుప్త మాట్లాడుతూ నేను నీకు రక్ష.. నువ్వు నాకు రక్ష మనమిద్దరం కలిసి దేశానికి రక్ష అని నినాదంతోటి విద్యార్థులు ఒకరిని ఒకరు రాఖి కట్టుకొని, రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. రాఖి పండుగ అనేది అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీక, హిందువులలో పవిత్రమైన పండగ ఇది, భారతీయ పౌరులు ప్రతి ఒక్కరు సోదరా భావంతో గౌరవించుకునే రక్షాబంధన్, స్నేహ పూర్వకంగా విద్యార్థులలో శాంతి మెలగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తలారి మహేందర్, స్కూల్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సౌకర్యాలతో క్రీడా మైదానం ప్రారంభం

**విద్యార్థులు క్రీడల్లో రాణించాలి**

**స్కూల్ డైరెక్టర్ థామస్ కుట్టి రంబన్**





యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 11):
మండల పరిధిలో తక్కల్లపల్లి తండా సమీపంలో సాగర్ హైవే రోడ్డులో సెయింట్ గ్రీ గొరియాస్ పబ్లిక్ స్కూల్లో ఆధునిక సౌకర్యాలతో( సింతాటిక్) నిర్మించిన బాస్కెట్ బాల్ క్రీడా ప్రాంగణాన్ని డైరెక్టర్ థామస్ కుట్టి రంబన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సోమవారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ స్కూల్లో విద్యతో పాటు విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తించి , క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు క్రీడలు, క్రమశిక్షణ, జట్టు బావన, శరీర దృఢత్వం, పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ అలెగ్జాండర్, డి, మాత్యు, ప్రిన్సిపల్ ఆంటోనీ టి యు, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వర్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల దినోత్సవం

**- విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ**




షాబాద్: (నేటి ప్రభాత సూర్య) ఆగస్టు 11
జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 11- 8- 2025 నుండి 18- 8- 2025 వరకూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు జడ్.పి. హెచ్. ఎస్ బాలురు, మరియు, బాలికలకు, షాబాద్ మండలం అంగన్వాడి సెంటర్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు మాత్రలు తినే విధానం వివరించడం తో పాటు, నులి పురుగుల వల్ల కలిగే సమస్యలు, నివారణ చర్యల పై అవగాహన కల్పించారు , ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ ప్రతి ఆరు నెలల కొకసారి డీ - వార్మింగ్ చేయించుకోవడం ద్వారా పిల్లలు రక్తహీనత బలహీనత, ఎదుగుదల,సమస్యలు తగ్గుతాయి అని సూచించారు, ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో అపర్ణ గారు మెడికల్ ఆఫీసర్ పి.హెచ్ .సి షాబాద్ ప్రభాకర్ గారు ఎం.ఈ.ఓ లక్ష్మణ్ నాయక్ గారు ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ షాబాద్ క్లస్టర్ సృజన గారు వైద్య సిబ్బంది మరియు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



రంగారెడ్డి-నేటి ప్రభాత సూర్య:
ఆగష్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొంగరకలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వి.ఐ.పిలు, అధికారులు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. త్రాగునీరు,పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్య అతిథి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని తెలిపారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందో బస్తే ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు.
పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ. ను ఆదేశించారు. వేడుకల్లో శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ సునీల్ కుమార్, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ .కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, పోలీసు శాఖ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హాజిపల్లిలో అట్టహాసంగా ఇందిరమ్మ గృహప్రవేశం

**- నిరుపేదలకు పక్కా గృహాలే అసలైన సంక్షేమం**

**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు
ఫరూక్‌నగర్ మండలం హాజిపల్లిలో లబ్ధిదారు స్వరూపకు మంజూరైన ఇంది రమ్మ ఇల్లు కేవలం మూడు నెలల్లో పూర్తయ్యింది. సోమవారం సంప్రదాయ పద్ధతిలో గృహప్రవేశం వైభవంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, నిరుపేదలకు పక్కా గృహం అందించడం ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు షాద్‌నగర్ నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరైనట్లు, త్వరలో పూర్తి చేసి అం దజేస్తామని హామీ ఇచ్చారు.లబ్ధిదారు స్వరూప నిర్మాణ నాణ్యతను ప్రశంసించిన ఎమ్మెల్యే, నిర్మాణానికి అవసరమైన నిధులు సమయానికి విడుదల చేసిన అధికారుల కృషి,అభినందనీయమన్నారుఇల్లు ఇచ్చి ఆగకుండా, స్వయంగా వచ్చి గృహప్రవేశంలో పాలుపంచుకోవడం



మాకు ఆనందం కలిగించిందని లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, కృష్ణారెడ్డి, హాజిపల్లి దర్శన్, ఎంపీడీవో బన్సీలాల్, గృహనిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నేడు యాచారానికి ఎమ్మెల్యే రాక

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- యాచారం మండల కేంద్రంలో లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ
- బిలకంటి శేఖర్ రెడ్డి

యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 11):



యాచారం మండలానికి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చేయనున్నారని బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాల్ మార్కెట్ లో నూతన సహకార సంఘం బ్యాంక్ ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. మేడిపల్లి, నానక్ నగర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. యాచారం మండల కేంద్రంలో సాయి శరణం ఫంక్షన్ హాల్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహిస్తారు. కనుక అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సమయానికి రావాలని పిలుపునిచ్చారు.

# పిల్లలందరికీ నులి పురుగుల మందులు వేయాలి




రంగా రెడ్డి-నేటి ప్రభాత సూర్య:
ప్రభావం చూపే నులి పురుగులు అనేక అనారోగ్యాలకు కారణమవుతున్నాయి. వీటిని ఒక్క ఆల్బెండజోల్ మాత్రతో నివారించవచ్చుఅని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి బి. వెంకటేశ్వరరావు అన్నారు. ఈ నెల 11న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా రాజేంద్రనగర్ లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూట్ లో విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు (ఆల్బెండజోల్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సంవత్సరం పిల్లలు మొదలుకొని 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండ జోల్ మాత్రలు ఇవ్వాలన్నారు.
నులిపురుగులు ఉంటే పిల్లల్లో పోషకహార లోపం, రక్తహీనత ఉంటుందని, ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో శంషాబాద్ ఎంపీడీవో మున్ని, జిల్లా రోగ నిరోధకత అధికారి డాక్టర్ షికాహయత్, కళాశాల ప్రిన్సిపాల్ ఫకీరా, డాక్టర్ విజయ పూర్ణిమ, డాక్టర్ దివ్య, జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు డిపిఓ అక్రమ్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలి

- అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము
- ఇంటర్వ్యూ కి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం
- ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం
- చరిత్రలో నిలిచిపోయే సివిల్స్ అధికారులుగా నిలవాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- సింగరేణి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(నేటి ప్రభాత సూర్య):
సివిల్స్ లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన ప్రజాభవన్ లో సింగరేణి ఆధ్వర్యంలో మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మానవ వనరులు అతి ముఖ్యమైనవి అవి బలమైన పెట్టుబడులని ఆ మానవ వనరులను సానబట్టి వజ్రాలుగా తయారు చేస్తే సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతారని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి సివిల్స్ కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో కొంత సాయం చేస్తే వారు లక్ష్యం సాధించేందుకు ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం చేపట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సివిల్స్ సాధించేందుకు సిద్ధమవుతున్న అభ్య ర్థులకు అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అభ్యర్థులకు మనో ధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నామని ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం అని భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా పదిమంది సివిల్ సర్వీసెస్ కి ఎంపికయ్యారని వివరించారు.
ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం అని ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశం ఉంటుందని తెలిపారు. వేలాది మంది రాష్ట్రంలో పనిచేసిన ఎస్.ఆర్ శంకరన్, పార్థసారథి, మాధవరావు వంటి కొద్ది మంది పేర్లు మాత్రమే జనం గుండెల్లో నిలిచిపోయారు అని అన్నారు. నిబద్ధతతో సేవలందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరవేస్తేనే ప్రభుత్వాలు ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తే ప్రభుత్వ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా ఫలితం ఉండదన్నారు. ఎస్.ఆర్ శంకరన్ సాంఘిక సంక్షేమ శాఖలో సెక్రటరీగా ఉన్నప్పుడు చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి ఉపయోగపడ్డాయి అన్నారు. 45 వేలకు పైబడి ఉన్న సింగరేణి కార్మికులు సింగరేణి సంస్థను బతికిస్తూ పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మీ ప్రయత్నంలో విజయం సాధించే క్రమంలో సింగరేణి కార్మికుల ఆశీస్సులు మీకు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు.
రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని వీటిలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ వంటివి ఉన్నాయని రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్స్ కు ఎంపికైతే రాష్ట్రానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకం గొప్ప ఆశయంతో జరుపుతున్నామని ఈ పథకం సహాయంతో సివిల్స్ లో విజయం సాధించి పరిపాలన విభాగంలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ పేద ఇంటి పిల్లలు కూడా సివిల్స్ లో విజయం సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మార్గనిర్దేశంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సివిల్స్



పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఆర్థిక ఇబ్బందుల గురించి ఆలోచించకుండా లక్ష్య సాధన పైనే పూర్తి దృష్టి సారించడం కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఎక్కువ మంది ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధించి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందుకోవటం ఆనందంగా ఉందన్నారు.
30 మంది సివిల్స్ విజేతలకు మెమెంటోల బహూకరణ...
2024లో తెలంగాణ ప్రాంతం నుండి సివిల్స్ విజేతలైన 30 మందికి ఈ సందర్భంగా మెమెంటోలను బహూకరించారు. వీరిలో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద లబ్ధి పొందిన అభ్యర్థుల్లో వరంగల్ కు చెందిన ఎట్టబోయిన సాయి శివాని సివిల్స్ లో 11వ ర్యాంక్ సాధించడంపై ముఖ్య అతిథులు తమ అభినందనలు కురిపించారు. అలాగే ఫారెస్ట్ సర్వీసెస్ కి ఎంపికైన నలుగురికి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన ఇద్దరికి కూడా ఈ సందర్భంగా జ్ఞాపికలను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన మాక్ ఇంటర్వ్యూల ద్వారా లబ్ధి పొందిన కర్ణాటక నుంచి ఒక్కరు, మహారాష్ట్ర నుంచి ఒకరికి జ్ఞాపికలను అందజేశారు.
సమాజ సేవల్లో సింగరేణి భేష్:ఎమ్మెల్యేల ప్రశంస..
రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకంతో పాటు సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతంలో అనేక సామాజిక బాధ్యత కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుందని విద్య ఉపాధి అవకాశాల పెంపుదలకు కంపెనీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణ, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్ తదితరులు ప్రశంసించారు.
కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, సింగరేణి సంస్థ డైరెక్టర్లు సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, అధికార సంఘం నాయకులు లక్ష్మీపతి గౌడ్, నరసింహ తదితరులు

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

## క్రీడారంగం

# భారత్-ఇంగ్లాండ్ 2026 టూర్ షెడ్యూల్ ఖరారు

భారత క్రికెట్ జట్టు ఇటీవల ఇంగ్లాండ్ పర్యటన టెస్ట్ సిరీస్‌తో ముగిసినప్పటికీ, టీమిండియా త్వరలో మళ్లీ ఇంగ్లాండ్ గడ్డపైకి వెళ్లనుంది. ఈసారి వైట్-బాల్ క్రికెట్ (లిమిటెడ్ ఓవర్ల క్రికెట్) కోసం. ఇటీవల జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ 2-2తో సమంగా ముగిసింది. ఈ సిరీస్ తర్వాత భారత ఆటగాళ్లు ఇంటికి తిరిగి వచ్చి రాఖీ పండుగను జరుపుకున్నారు. ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డ్ 2026లో జరగబోయే భారత పర్యటనకు సంబంధించిన తేదీలను అధికారికంగా ప్రకటించింది. ఈ పర్యటనలో ఇంగ్లండ్, భారత్ మధ్య ఐదు టీ20 మ్యాచ్‌లు, మూడు వన్డే మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇప్పుడు ఇంగ్లాండ్, వేల్స్ క్రికెట్ బోర్డు భారత్ రాబోయే పర్యటన తేదీలను ఖరారు చేసింది. టీ20 సిరీస్: ఈ లిమిటెడ్ ఓవర్ల పోరు జూలై 1న చెస్టర్-లే-స్ట్రీట్‌లో తొలి టీ20తో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత మ్యాచ్‌లు మాంచెస్టర్ (జూలై 4), నాటింగ్‌హామ్ (జూలై 7), బ్రిస్టల్ (జూలై 9), సౌతాంప్టన్ (జూలై 11)లలో జరుగుతాయి. వన్డే సిరీస్: టీ20 సిరీస్ ముగిసిన తర్వాత, రెండు జట్లు వన్డే మ్యాచ్‌లకు సిద్ధమవుతాయి. తొలి వన్డే బర్మింగ్‌హామ్‌లో జూలై 14న, రెండోది కార్డిఫ్‌లో జూలై 16న, మరియు చివరిది చారిత్రాత్మక లార్డ్స్ మైదానంలో జూలై 19న జరుగుతుంది.ప్రపంచ క్రికెట్‌లో అత్యంత పోటీతత్వ జట్ల మధ్య ఈ పర్యటన మరో హై-వోల్టేజ్ క్లాష్‌ను అభిమానులకు అందిస్తుంది. టీ20 సిరీస్‌లో భాగంగా మొదటి మ్యాచ్ జూలై 1న చెస్టర్-లే-స్ట్రీట్‌లో (రాత్రి 11:00 గంటలకు) జరుగుతుంది. ఆ తర్వాత జూలై 4న మాంచెస్టర్‌లో (సాయంత్రం 7:00), జూలై 7న నాటింగ్‌హామ్‌లో (రాత్రి 11:00), జూలై 9న బ్రిస్టల్‌లో (రాత్రి 11:00), చివరి మ్యాచ్ జూలై 11న సౌతాంప్టన్‌లో (రాత్రి 11:00) జరుగుతాయి.టీ20 సిరీస్ తర్వాత మూడు వన్డే మ్యాచ్‌లు జరుగుతాయి. మొదటి వన్డే జూలై 14న బర్మింగ్‌హామ్‌లో (సాయంత్రం 5:30) జరుగుతుంది. రెండో వన్డే జూలై 16న కార్డిఫ్‌లో (సాయంత్రం 5:30), చివరిదైన మూడో వన్డే జూలై



19న చారిత్రాత్మక లార్డ్స్‌లో (మధ్యాహ్నం 3:30) జరుగుతుంది. ఈ పర్యటనలో రెండు బలమైన జట్ల మధ్య మరోసారి ఉత్కంఠభరితమైన పోరాటం జరుగుతుందని క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల ముగిసిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో రెండు జట్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచాయి. భారత్ తమ బ్యాటింగ్, స్పిన్ అటాక్‌తో రాణించగా, ఇంగ్లండ్ తమ బజ్‌బాల్ పద్ధతి, పేస్ బౌలింగ్‌తో ఆకట్టుకుంది. సిరీస్ 2-2తో డ్రాగా ముగియడంతో, ఏ జట్టు మెరుగ్గా ఆడిందనే దానిపై అభిమానుల మధ్య చర్చ కొనసాగుతోంది.

# క్రికెట్ చరిత్రలో చెక్కుచెదరని 5 రికార్డులు

ప్రతి సంవత్సరం క్రికెట్‌లో కొత్త రికార్డులు నమోదవుతూనే ఉంటాయి, కానీ కొన్ని రికార్డులు బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం అని చెప్పవచ్చు. అందులో సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల రికార్డు కూడా ఒకటి. కోహ్లీ సచిన్ శత సెంచరీల రికార్డును ఈజీగా బద్దలుకొడతారని అన్నారు. కానీ అంత తేలికకాదని తేలిపోయింది. సర్ డాన్ బ్రాడ్‌మన్ టెస్ట్ క్రికెట్‌లో అద్భుత బ్యాటింగ్ సగటు కలిగి ఉన్నారు. క్రికెట్ దేవుడిగా పేరుగాంచిన భారత మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తనకెరీర్‌లో 100 సెంచరీలు సాధించాడు. ఇది దాదాపు



ప్రతి క్రికెటర్ కలలుగనే రికార్డు.. కానీ ఈ రికార్డ్ బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం. 70, 80 సెంచరీలు చేయడం సాధ్యమే కానీ, వంద శతకాలు అంటే ఆ స్థాయిలో రిటైర్మెంట్‌వరకు ఆడక తప్పదు. ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ సర్ డాన్ బ్రాడ్‌మన్ పేరు మీద ఏ బ్యాట్స్‌మన్ కూడా చేరుకోలేని ఒక రికార్డు ఉంది. బ్రాడ్‌మన్ 52 టెస్ట్ మ్యాచ్‌లలో 99.94 సగటుతో 6996 పరుగులు చేశాడు. 60 సగటు కొనసాగించడమే కష్టమవుతోంది. ఇక 70 అనే బ్యాటింగ్ సగటునే ఊహించలేం.ఒకే వన్డే మ్యాచ్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉంది. రోహిత్ శర్మ 2014లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 264 పరుగులు సాధించాడు. ఈ రికార్డును కూడా ఎవరైనా బద్దలు కొట్టడం అంత సులభం కాదు. కెరీర్ మొత్తంలో ఓ వన్డేలో ఎవరైనా రోహిత్ చేసిన ఈ స్కోరును దాటినా.. వన్డేల్లో 3 డబుల్ సెంచరీలను చేయడం కూడా దాదాపు అసాధ్యం. ఇంగ్లండ్ ఆఫ్ స్పిన్ బౌలర్ జిమ్ లేకర్ ఒక టెస్ట్ మ్యాచ్ లో ఏకంగా 19 వికెట్లు తీశారు. 1956లో ఒక టెస్ట్‌లో 69 సంవత్సరాల కిందట 19 వికెట్లు తీశాడు. ఈ రికార్డు నేటికీ బద్దలు కాలేదు. ఇది దాదాపు అసాధ్యం అని క్రికెట్ ఫ్యాన్స్ సైతం చెప్పేస్తారు.




# మహీకి మోకాలి నొప్పి!

### ఐపీఎల్ 2026లో ఆడే విషయంపై ధోనీ కామెంట్స్

భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమై ఐదేళ్లైనా సరే అతడి క్రేజ్ మాత్రం తగ్గడం లేదు. ఇప్పటికీ అతడిని మైదానంలో చూడాలనేది అభిమానుల కోరిక. చెన్నై సూపర్ కింగ్స్‌కు ఐదు టైటిల్స్ అందించిన ధోనీ.. గత రెండేళ్ల నుంచి ఇదే చివరి సీజన్ అంటూ వార్తలు వచ్చినా వాటిని కాదని బరిలోకి దిగడం చూశాం. ఐపీఎల్ 2026 సీజన్‌కు ఇంకా చాలా సమయం ఉంది. అయినా ధోనీ ఏ కార్యక్రమంలో పాల్గొన్న 'మీరు ఆడాలి' అని విజ్ఞప్తులు వస్తున్నాయి. తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న ధోనీకి మళ్లీ క్రికెట్ ఆడాలని కోరారు. దానికి అతడు .. "నేను ఆడతానో లేదో తెలీదు. దానికి ఇంకా సమయం ఉంది. సరైన నిర్ణయం తీసుకోవడానికి డిసెంబర్ చివరి వరకూ ఎదురుచూస్తా. కాబట్టి నిర్ణయం ఇప్పుడే చెప్పడం సరియైంది కాదు.తప్పకుండా మంచి నిర్ణయమే తీసుకుంటా" అని ధోనీ అన్నారు. తర్వాత వెంటనే ధోనీ అభిమాని ఒకరు లేచి మీరు తప్పకుండా ఆడాలి సర్?! అనగానే ధోనీ, 'నాకు మోకాలి నొప్పి ఉంది. దాన్ని ఎవరు భరిస్తారు' అని చెప్పారు.


# వందకోట్ల క్లబ్‌లో చేరిన కింగ్‌డమ్

కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విషయాన్ని చిత్రబృందం ప్రకటించింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ సినిమాకు నాగవంశీ నిర్మాతగ వ్యవహారించగా.. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటించింది. అయితే జూలై 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటిరోజు నుంచే బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. తాజాగా ఈ చిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లో చేరినట్లు- మేకర్స్ ప్రకటించారు. దీంతో గీతా గొవిందం(రూ.130 కోట్లు-) తర్వాత రెండోసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన హీరోగా విజయ్ రికార్డును అందుకున్నాడు.




నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

## సినిమా




# మాస్ జాతర టీజర్ విడుదల

కథానాయకుడు రవితేజ నుంచి రానున్న 75వ చిత్రం 'మాస్ జాతర'భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయిక. ఆగస్టు 27న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో రవితేజ పోలీస్ పాత్రలో 'నాకంటూ ఓ చరిత్ర ఉంది..' అంటూ మాస్ డైలాగులతో అలరిస్తూ కనిపించారు. ఈ మాస్ మహారాజ్ పంచ్‌లు వేస్తోన్న టీజర్‌ను చూసిన వారు బాగుందని అంటున్నారు.

# సినిమా వేరు.. వ్యక్తిగత జీవితం వేరు : రష్మిక

సామాజిక మాధ్యమాల్లో ఎన్ని విమర్శలు ఎదురైనప్పటికీ దృఢంగా ఉండి.. నా కెరీర్‌పైనే దృష్టి పెడుతున్నానని అందాల తార రష్మిక అంటోంది. 'పుష్ప 2', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరుమీదుంది భామ. ప్రస్తుతం మహిళా ప్రాధాన్య కథలతో బిజీగా గడుపుతున్న ఆమె.. తన భావోద్వేగాలను ప్రజల ముందు ప్రదర్శించడానికి ఇష్టపడనని అంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక మాట్లాడుతూ.. నేను ఒక నటిని. నా వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. నేను ఇంట్లో ఎలా ఉంటానో చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. చాలా ఎమోషనల్ పర్సన్‌ని నేను. కానీ నేను నా భావోద్వేగాలను బయటికి చూపించను. ఎందుకంటే అభిమానులు నా దయా గుణాన్ని నా బలహీనత అనుకుంటారు. లేకపోతే నేను కెమెరాల కోసమే ఇదంతా చేస్తున్నా అనుకుంటారు. మనం ఎంత నిజాయతీగా ఉంటే.. అంత వ్యతిరేకత మనపై వస్తుంది. దీంతో పాటు నా చుట్టూ ఉండే నెగిటివిటీతో ప్రభావితం కాకుండా ఉండటానికి కూడా చాలా కష్టపడుతున్నానని చెప్పుకొచ్చింది.



Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.